

గ్రామంలోని ఓ ఇంట్లో అన్నం పెట్టించుకుంటున్న హనుమక్క



వంకర తిరిగిన కాళ్లతో చిన్న సుబ్బయ్య

పింఛన్ రాక భిక్షాటన!

రొద్దం, మే 9: వైసీపీ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల కారణంగా ఓ వృద్ధ జంట ఇంటింటికీ తిరిగి అడుక్కుని కడుపు నింపుకుంటోంది. వృద్ధాప్య పింఛన్ ఇంటికి ఒకరికే ఇవ్వడం, పది ఎకరాల భూ పరిమితి విధించడం వారికి శాపంగా మారింది. శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలంలోని గోనిమేకలపల్లికి చెందిన హనుమక్క, చిన్న సుబ్బయ్య దంపతులకు వచ్చిన కష్టం ఇది. టీడీపీ హయాంలో వీరిద్దరికీ పింఛన్ వచ్చేది. వైసీపీ అధికారంలోకి రాగానే తొలగించారు. కారణం.. ఈ దంపతుల పేరిట 11 ఎకరాల పొలం ఉండటమే..! ఈ దళిత దంపతులకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు. ఇద్దరు కొడుకులు, కూతురికి వివాహాలయ్యాయి. గ్రామంలో వ్యవసాయం చేసుకుని బతికే పరిస్థితి లేకపోవడంతో కొడుకులు హిందూపురం, కర్ణాటక ప్రాంతానికి వలస వెళ్లి బతుకుతున్నారు. పెళ్లికాని కొడుకు సైతం వీరిని వదిలి వెళ్లిపోయాడు. దీంతో వృద్ధాప్యంలో వీరికి బతుకు భారమైంది. హనుమక్క పేరిట 3.5 ఎకరాలు, చిన్న సుబ్బయ్య పేరిట 7.5 ఎకరాల పొలం ఉంది. ఈ కారణంగా వైసీపీ అధికారంలోకి రాగానే ఇద్దరి పింఛన్లను తొలగించింది. చిన్న సుబ్బయ్య వయసు 70కి పైనే. రెండు కాళ్లు వంకర పోయి నడవడానికీ ఇబ్బంది పడుతున్నాడు. భార్య కూడా వయోభారంతో బరువు పనులు చేసుకోలేరు. కరువుకు నిలయమైన జిల్లాలో సేద్యం భారమై పొలాన్ని బీడుగా వదిలేశారు. హనుమక్క గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అన్నం పెట్టమని అడుక్కుంటోంది. ఎవరైనా దయతలచి ఇంత ముద్ద పెడితే దంపతులిద్దరూ కడుపు నింపుకొటుంటారు.

బొత్సా... మీ వోక్స్‌వ్యాగన్ స్కాం జనం మరిచిపోలేదు: పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, మే 9: పచ్చకామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనిపించినట్టుగా.. అవినీతి పనులు చేసేవారికి లోకంలో అందరూ అవినీతిపరులుగానే కనిపిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ బీజేపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. ప్రధాని మోదీపై మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. గురువారం రాజమహేంద్రవరంలో పురందేశ్వరి ఒక ప్రకటన విడుదల చేశారు. బొత్స వోక్స్ వాగన్ స్కాం గురించి ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు.

అమరావతిలో జగన్ విధ్వంసం: కూటమి నేతలు

అమరావతి, మే 9(ఆంధ్రజ్యోతి): 'జగన్ రాక్షస మనస్తత్వంతో రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడి మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశారు' అని కూటమి నేతలు ఆరోపించారు. గురువారం టీడీపీ జాతీయ కార్యాలయంలో కూటమి నేతలు వర్ల రామయ్య, మాల్యాద్రి, లంకా దినకర్, యామిని శర్మ, శివశంకర్, అజయ్‌వర్మ మీడియాతో మాట్లాడారు. వర్ల రామయ్య మాట్లాడుతూ... 'మేధావులెందరినో సంప్రదించి మన రాష్ట్ర రాజధాని అమరావతిని అన్ని సౌకర్యాలతో కూడిన రాజధానిగా నిర్మించేందుకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. కేంద్రం అమరావతే రాజధాని అని చెప్పకపోతే చట్టంలో శాశ్వతంగా అమరావతి పేరు లేకుండా చేసేవారు' అని ఆరోపించారు. 'అమరావతి ఆంధ్రులు కల. జగన్ రాక్షస చర్యలతో అమరావతి అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ నిధులు రాకుండా అడ్డుకున్నారు' అని లంకా దినకర్ మండిపడ్డారు. 'విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానంటూ జగన్ మేకపోతు గాంభీర్యంతో మాట్లాడుతున్నారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రి కంచే చేను మేసినట్లు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నారు. విశాలో ల్యాండ్ గ్రాబింగ్ పరాకాష్ఠకు చేరింది. ప్రకృతిని ధ్వంసం చేశారు' అని శివశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

వైసీపీదైతే వదిలేయ్!

ఏంటి బాసూ ఇది!

ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కాపు కాయాల్సిన పోలీసులే దారి తప్పుతున్నారు. అధికార పక్షానికి అన్ని విధాలా సహకరిస్తున్నారు. మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారు. వైసీపీ నేతల అక్రమాలపై చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిక్కచ్చిగా పనిచేస్తున్న అధికారులపైనా పైనుంచి 'బాసు'లు ఒత్తిడి తెచ్చి అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నారు. కోడ్ నిబంధనలను సైతం తుంగలో తొక్కుతున్నారు.



- అక్రమ మద్యంపై అధికారుల తీరు
- జిల్లాల్లో పోలీసులకు బాస్‌ల నుంచి ఫోన్లు
- ఆ.. రెడ్డితో నీకేంటయ్యా? ఓ అధికారికి తలంటు
- సీమ రెడ్డి సరుకు.. పట్టుకునే ముందు చూసుకోరా?
- గోదావరి జిల్లాల్లో ఇద్దరు అధికారులకు చీవాట్లు
- గన్నవరంలో పట్టుబడింది ప్రతిపక్షానిదా.. బయటపెట్టండి
- కోడ్ ఉన్నా లెక్కలేదు.. ఈసీ అంటే భయంలేదు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'ఆ.. రెడ్డితో నీకేంటయ్యా గొడవ' ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి నుంచి ప్రకాశం జిల్లాలోని ఒక పోలీసు అధికారికి వచ్చిన ఫోను ఎత్తగానే వినిపించిన మాట ఇది. 'అయ్యో.. ఆయనతో నాకేం ఉంటుంది సర్' అంటూ భయం భయంగా బదులిచ్చారు ఆ అధికారి. 'సమాచారం ఏదైనా వస్తే సెర్చ్(తనిఖీలు)కు వెళ్లే ముందు వెనకున్నది ఎవరో తెలుసుకో.. ఎస్‌ఐ నుంచి పైకి వచ్చావ్‌గా.. డిపార్ట్‌మెంట్‌లో ఇన్నేళ్లు పనిచేశాక కూడా ఏది ఎలా చేయాలో తెలుసుకోక పోతే ఎలా?' అంటూ ఆ అధికారి ఫోన్ పెట్టేశారు. ఆ షాక్ నుంచి అధికారి తేరుకునేలోపు మరో పెద్ద ఐపీఎస్ నుంచి ఫోన్ వచ్చింది. 'తలకాయలేని పనులు చేయమాకండయ్యా.. అదేదో సరుకు పట్టుకున్నావటగా..' అంటూ ఉన్నతాధికారి ప్రశ్నించగా.. 'అదెవరిదో సెర్చ్‌కు వెళ్లే ముందు మాకు తెలీదు సర్. సమాచారం రాగనే వెళ్లాం. ఎన్నికల టైమ్‌లో నిక్కచ్చిగా ఉండమని తమరు చెప్పారు కదా సర్. అందుకే ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లాం సర్' అంటూ కొంత ధైర్యం తెచ్చుకుని సమాధానం ఇచ్చాడు. 'మంచిదే కానీ నా దాకా ఫోన్లు వస్తున్నాయంటే చూసుకోండి.. జాగ్రత్త' అంటూ పెద్ద సార్ ఫోను పెట్టేశారు. ఇద్దరు ఉద్ధండుల్లాంటి అధికారులు ఫోన్లు చేయడంతో భయపడిన జిల్లా అధికారి.. అధికార పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థికి ఫోను చేసి.. 'మాకు సమాచారం వచ్చినప్పుడు మీదని తెలీదు' అని చెబుతుండగానే.. 'మాకు తెలుసులే అన్నా మీరు పక్కా సమాచారంతోనే పట్టుకున్నారని.. మీరేం చేస్తున్నారో అంతా తెలుసు' అని ఫోన్ కట్ చేశారు. ఈ వ్యవహారం రెండు రోజుల్లోనే రాష్ట్రమంతా వ్యాపించడంతో క్షేత్రస్థాయి అధికారుల్లో భయం పట్టుకుంది. రాష్ట్రంలో ఎక్కడికక్కడ అధికార పార్టీకి చెందిన అక్రమ మద్యం సీజ్ చేయడం బాగా తగ్గిపోయింది. ఒకటి రెండు చోట్ల ఏదో పట్టుకున్నట్లు చూపించేందుకు కేసు పెట్టినా.. పట్టుబడ్డ లిక్కర్ ఆ తర్వాత ఏమవుతోందన్నది ప్రశ్నార్థకం. ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అధికారులతో లెటర్ తీసుకుని ఈసీకి సమర్పిస్తున్నామని అధికారులు పైకి చెబుతున్నారు. కానీ, ఈ విషయంలోనూ విపక్షాల సరుకైతే ఒకలా.. అధికార పక్షానిదైతే మరో విధంగా పనికానిస్తున్నారు.

ఇదీ తీరు!

గన్నవరంలో ప్రతిపక్ష పార్టీకి చెందినదిగా పోలీసులు వెల్లడించిన మద్యం బాటిళ్లను కలెక్టరు, జిల్లా ఎస్పీ సమక్షంలో ధ్వంసం చేశారు. ఫొటోలు, వీడియోలు మీడియాకు విడుదల చేశారు. కానీ, ఇతర ప్రాంతాల్లో వైసీపీ నేతలు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకున్న మద్యాన్ని మాత్రం ఇలా ధ్వంసం చేయడం లేదు. ఈ విషయంపై పోలీసులు ఎవరూ స్పందించడమే లేదు. ఇక, రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా పట్టుబడుతున్న అక్రమ మద్యం కేసుల్లో పోలీసు, సెబ్ అధికారులు వ్యవహరించిన తీరు గమనిస్తే.. ఏకపక్షం అనడం కన్నా సహకారం, ఉపకారం అనొచ్చు. ఇక, సీఎం జగన్ పాల్గొంటున్న సభలు, రోడ్ షోలకు జనం రాకపోవడంతో దిక్కుతోచని నేతలు జనాలను తరలించేందుకు రూ.500, బిర్యానీ పొట్లం ఆఫర్ చేస్తున్నారు. పురుషులైతే మద్యం బాటిల్ కూడా ఇస్తున్నారు. దీంతో వైసీపీలోని కొందరు ముఖ్య నేతలు ఈ మద్యం సరఫరా కాంట్రాక్టు తీసుకున్నారు. ఎక్కువగా గోవా నుంచి తీసుకొచ్చి రాష్ట్రంలో ఎక్కడెక్కడ అవసరమో అక్కడికి చేరవేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు ఫిర్యాదులు బాగానే అందుతున్నాయి. అయినప్పటికీ 'పెద్దగా' పట్టించుకోవడం లేదు. ఒకటో అరో పట్టుకున్నట్టు మీడియాకు సమాచారం ఇచ్చి ఫొటోలు దిగేసిన తర్వాత ఆ సరుకును కూడా మాయం చేస్తున్నారు. దీంతో అధికార పార్టీ వాళ్లు ఓ రేంజ్‌లో రెచ్చిపోతున్నారు.

పిఠాపురంలో గోవా మద్యం

పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఎలాగైనా ఓడించేందుకు సీఎం జగన్ కంకణం కట్టుకున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ మండలానికో మంత్రిని రంగంలో దింపారు. రాయల సీమలో తనకు దగ్గరగా ఉండే ఒక ఎంపీకి బాధ్యతలు అప్పగించారు. దీంతో జగన్ కళ్లలో ఆనందం కోసం.. సదరు నేత గోవా నుంచి మద్యం తెప్పించి ఒక్క పిఠాపురమే కాకుండా ఉభయగోదావరి జిల్లాల్లోని వైసీపీ అభ్యర్థులకు కూడా సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందుతూనే ఉంది. అయినా కొన్ని రోజులు పోలీసులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోలేదు. మీడియాలో విస్తృతంగా కథనాలు రావడంతో ఎట్టకేలకు కదిలిన పోలీసులు పిఠాపురంలో దాచిన గోవా మద్యాన్ని పట్టుకున్నారు. అయితే, తర్వాత దానిని మాయం చేశారు. అలా ఎందుకు చేశారని ఆరా తీస్తే.. ఆ మద్యం పట్టుకున్న పోలీసులు, సెబ్ అధికారులకు పైనుంచి 'క్లాసు తీసుకున్నట్టు' తెలిసింది. 'అది సీమ రెడ్డి సరుకు.. పట్టుకునే ముందు చూసుకోరా? ఏదో ఫోన్ వస్తే చాలు వెళ్లి పట్టుకోవడమేనా? తప్పదనిపిస్తే ముందే సమాచారం లీక్ చేసి సోదాలకు వెళ్లాలి' అంటూ చీవాట్లు పెట్టడంతో మాకేంటీబాధ అంటూ క్షేత్రస్థాయి అధికారులు వాపోతున్నారు. చివరికి అదే రెడ్డి గారి వద్ద కెళ్లి 'మా పైఅధికారులకు చెప్పొద్దు సార్. ఏదో ఒకటి చేస్తాం' అని బతిమాలుకుని మద్యం వెనక్కిచ్చేశారు. అయితే, ఈసీకి మాత్రం 'ధ్వంసం' చేసినట్లు ఎక్సైజ్ అధికారితో ఆథరైజేషన్ తీసుకుని సమర్పించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో కీలకంగా వ్యవహరించిన ఓ అధికారి తన ఆప్తమిత్రుడికి ఫోను చేసి 'ఆ లింకు పట్టుకుని ముందుకు వెళ్తే మాత్రం భారీ డంప్ దొరికేది. లారీలకు లారీల సరుకు పట్టుబడేది. ముందుకు వెళ్లలేక పోయాం' అని ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్డదారులు ఎన్నెన్నో!

- కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఆలమూరులో వైసీపీ నేతలు పంపిణీకి సిద్ధం చేసిన మద్యం పట్టుబడింది. ఆ తర్వాత ఏమైందో ఎవరికీ తెలీదు.
- అనకాపల్లి జిల్లాలో ఎలమంచిలి వైసీపీ నేత ఓటర్లకు పంచేందుకు తెప్పించిన పొరుగు మద్యం కూడా పట్టుబడింది. కానీ, తర్వాత మాయమైంది.
- వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజోలులో 1200 కేసుల గోవా మద్యం పట్టుబడితే కనీసం ఫొటో కూడా బయటకు రాలేదు. ఎందుకంటే గుట్టుచప్పుడు కాకుండా మాయచేశారు.
- రాయలసీమలో పట్టుబడుతున్న అక్రమ మద్యంలో అరకొర చూపించడం మిగతాది మాయం చేయడం సర్వసాధారణంగా మారిందని కొందరు పోలీసులు గుసగుసలాడుతున్నారు.
- చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని ఓ గ్రామ సర్పంచ్ గోవా మద్యాన్ని భారీగా తెప్పించి పంచాయితీ భవనంలోనే డంప్ చేశారు. ప్రచారానికి వచ్చే మందుబాబులకు రోజూ పంచుతున్నారు. అయినా, పోలీసులు పట్టించుకోవడం లేదు. చివరికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేసి రచ్చ చేయడంతో నాలుగైదు బాక్సుల మద్యం సీజ్ చేసి మమ అనిపించేశారు.
- పోలింగ్ పూర్తయ్యే వరకు ప్రతి రోజూ మూడు ట్రక్కుల గోవా మద్యం తెప్పించేందుకు చిత్తూరు జిల్లాకు చెందిన ముగ్గురు లిక్కర్ డాన్‌లతో వైసీపీ ఒప్పందం చేసుకున్నట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై పోలీసుల్లోనూ చర్చసాగుతోంది.



పూర్ణ రమేష్ భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న గద్దె రామ్మోహన్

ఓటేసి.. దివికేగి!

- ఎన్టీఆర్ క్లాస్‌మేట్ పూర్ణరమేష్ కన్నుమూత
- మంచి పాలన వచ్చి రాష్ట్రం బాగుపడాలని ఆఖరి శ్వాస

విజయవాడ (కృష్ణలంక), మే 9: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ఎన్టీఆర్ క్లాస్‌మేట్ ఆరిగపూడి పూర్ణ రమేష్ (99) గురువారం విజయవాడ మున్సిపల్ కాలనీలోని ఆమె స్వగృహంలో కన్నుమూశారు. ఆమె గుంటూరు ఏసీ కాలేజీలో ఎన్టీఆర్‌తో కలిసి చదువుకున్నారు. రెండు రోజుల క్రితం ఎన్నికల సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లగా మంచి పరిపాలన రావాలని, రాష్ట్రం బాగుపడి ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ఓటు హక్కు వినియోగించుకొని ఆ గుర్తును అందరికీ చూపించారు. గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆమెకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఓటమి భయంతోనే జగన్ లండన్‌కు: రఘురామ

ఆకివీడు, మే 9: 'ఓటమి భయంతోనే సీఎం జగన్ లండన్ వెళ్లిపోతున్నాడు. పరాజయం తథ్యమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు అర్థం కావడంతోనే ప్రచారంపై పట్టు వదిలేశారు' అని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎంపీ, ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణ రాజు అన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 'ప్రచారంలో ప్రజల ఆదరణ చూస్తుంటే చంద్రబాబు అప్పుడే సీఎం అయిపోయినట్లుంది. భూహక్కు చట్టం తీసుకొచ్చి ప్రజల ఆస్తులు దోచుకోవాలని చూసిన జగన్‌కు చంద్రబాబు, లోకేశ్ జనానికి అర్థమయ్యేలా చెప్పడంతో వారిపైనే కేసులు పెట్టాడు. వైసీపీ కార్యకర్తలే తమ తాత-ముత్తాలు ఇచ్చిన ఆస్తులపై జగన్ బొమ్మ వేసుకోవడం ఏమిటని ప్రశ్నించడం మొదలుపెట్టడంతో ఓటమిని అంగీకరించినట్లు మాట్లాడుతున్నారు. జగన్ రాజ్యాంగాన్ని కాలరాశాడు. ఈ నెల 13న జగన్‌కు ఫినిషింగ్ టచ్ ఇవ్వడం ఖాయం. టీడీపీతో జనసైనికులుంటేనే సందడి' అని అన్నారు.

వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం!

- గత ఐదేళ్లుగా ప్రజావ్యతిరేక పాలన: సీపీఎం మధు

కర్నూలు(న్యూసిటీ), మే 9: రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన వైసీపీని ఓడించాలని సీపీఎం మాజీ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు పి.మధు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం కర్నూలులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలన ప్రజావ్యతిరేకంగానే సాగిందన్నారు. బటన్ నొక్కే కార్యక్రమంలో రూ.8 లక్షల కోట్లను జగన్ నొక్కేశారని ఆరోపించారు. వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



“
ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షోతో జోష్ మీదున్న కూటమి కార్యకర్తలకు రెట్టింపు ఉత్సాహం కలిగింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ బెజవాడలో గురువారం నిర్వహించిన రోడ్ షో డబుల్ ఇంజన్ జోష్‌ను నింపింది. టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, నేతలు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనగా, పంజా సెంటర్ బహిరంగ సభలో పవన్ చేసిన ప్రసంగం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపింది.





పంజా సెంటర్ బహిరంగ సభకు హాజరైన జనం (ఇన్‌సెట్‌లో) అభిమానులు బహూకరించిన ఖడ్గంతో పవన్ కల్యాణ్

జనసేనానికి జన స్వాగతం

బెజవాడలో పవన్ రోడ్ షో గ్రాండ్ సక్సెస్

- భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు
- పంజా సెంటర్ బహిరంగ సభకు పోటెత్తిన జనం
- మూడు నియోజకవర్గాల్లో సాగిన రోడ్ షో
- వెలంపల్లి, కర్నాటి రాంబాబుపై ఘాటైన విమర్శలు
- పోతిన మహేశ్‌కు చురకలంటించిన పవన్
- ముస్లింలకు కొండంత అండగా ఉంటానని భరోసా



సభలో పవన్‌తో పాటు పాల్గొన్న గద్దె రామ్మోహన్, సుజనా చౌదరి, రాధాకృష్ణ, కేశినేని చిన్ని, ఎంఎస్ బేగ్ తదితరులు

విజయవాడ, మే 9 (ఆంధ్రజ్యోతి) : బందరురోడ్డులోని పశువుల ఆసుపత్రి జంక్షన్ నుంచి నైస్‌బార్ సెంటర్, విశాలాంధ్ర రోడ్డు, ఏలూరు రోడ్డు, లోబ్రిడ్జి మీదుగా పంజా సెంటర్ వరకు జనసేనాని పవన్ కల్యాణ్ ర్యాలీ జరిగింది. శిఖామణి సెంటర్ వద్ద సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. తూర్పు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ రోడ్ షో చివరి వరకు ఉన్నారు. ఇక పంజా సెంటరులో నిర్వహించిన సభలో పవన్ నియోజకవర్గంలోని సమస్యలను ప్రస్తావించారు. పరిష్కారానికి తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. ముస్లిం రిజర్వేషన్లపై జరుగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేస్తానన్నారు. ముస్లింల ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.

అమరావతి కోసమే పశ్చిమను వదులుకున్నాం : పవన్

పొత్తులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం జనసేనకు కేటాయించాల్సి ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో తాము బలంగా ఉన్నామన్నారు. అయితే, ఈ సీటును బీజేపీ నేతలు కోరారని, కూటమి ఏర్పడగానే అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని బయట పడేయాలని, అమరావతిని రాజధాని చేయాలని కోరగా, కేంద్ర నాయకత్వం సరేనని అంగీకరించిందన్నారు. అందువల్ల ఈ సీటును త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన ఉందని తాను చెప్తే ఎవరూ నమ్మలేదని, స్వయంగా నరేంద్రమోదీ ఇదే విషయాన్ని చెప్పారన్నారు. తనకు విజయవాడలో అభివృద్ధి కావాలన్నారు. పశ్చిమలో జనసేన బలంగా ఉందన్నారు. విజయవాడలో గొడవలు జరగకుండా ఉండాలన్నా, ప్రజలు క్షేమంగా ఉండాలన్నా శాంతిభద్రతలు బలంగా ఉండాలని పవన్ అభిప్రాయపడ్డారు. అందుకే తాము పెంచిన నేతలు తిడుతున్నా పడుతున్నామన్నారు. త్వరలో సుజనా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పశ్చిమలో పోతిన మహేశ్ అంటే ప్రజలకు తెలియదని, నాయకుడిగా తయారు చేసింది తానేనని చెప్పారు. ఇప్పుడాయన వైసీపీ మాయలో పడి తనను దూషిస్తున్నాడని మండిపడ్డారు. మంత్రి వెలంపల్లి హయాంలో దుర్గమ్మ రథంపై వెండి సింహాలు మాయమయ్యాయని గుర్తుచేశారు. కాల్‌మనీ కేసుల్లో నిందితుడ్ని దుర్గగుడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ చేశారని విమర్శించారు. ఒక కంటికి దెబ్బ తగిలితే మరో కంటికి కట్టుకుని ఆస్కార్ నటన చేస్తున్నాడని వెలంపల్లిని ఎద్దేవా చేశారు. ఎవరో విసిరిన రాయి 360 డిగ్రీల్లో తిరిగి ఆయనకు తగిలిందన్నారు. వెలంపల్లి చేసిన నటన తాను సినిమాల్లోనూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి, నాయకులు వంగవీటి రాధాకృష్ణ, జలీల్‌ఖాన్, ఎంకే బేగ్ తదితరులు పాల్గొన్నారు.



అర్ధరాత్రి మట్టి లోడుతో వెళ్తున్న టిప్పరు

మట్టి కొట్టేస్తున్నారు..!

మోటూరులో మళ్లీ మొదలైన మట్టి అక్రమ తవ్వకాలు

- ఎన్నికల కోడ్ ఉన్నా.. అధికార పార్టీ నాయకుడి నిర్వాకం
- ముడుపుల మత్తులో మునిగిపోయిన రెవెన్యూ అధికారులు

ఎన్నికలు దగ్గర పడుతున్నాయి.. గెలుస్తామో లేదోనన్న భయంతో అధికార పార్టీ నాయకులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరికతో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసిన మోటూరులోని చెరువు అక్రమ తవ్వకాల వ్యవహారం మళ్లీ మొదలైంది. రెవెన్యూ అధికారి అండతో ఓ అధికార పార్టీ నాయకుడు ఇష్టానురీతిన తవ్వేసి మట్టిని తరలిస్తున్నాడు. ”

గుడివాడ : గుడివాడ మండలం మోటూరు చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు నిరాటంకంగా సాగుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకుడి కనుసన్నల్లో ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అడ్డగోలుగా మట్టి తవ్వి టిప్పర్లలో తరలిస్తున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారి అభయంతోనే ఈ అక్రమాలకు పాల్పడుతున్నాడని గ్రామస్థులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులకు ముడుపులు భారీగా అందుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

అప్పట్లో ఆర్ఐపై దాడి

వైసీపీ అధికారంలోకి వచ్చాక అక్రమ మైనింగ్ మాఫియా పేట్రేగిపోయింది. మోటూరు గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఘంటా సురేష్ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు తవ్వుతుంటే అడ్డుకున్న అప్పటి ఆర్ఐ అరవింద్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారు. తిరిగి ఆర్ఐపైనే కేసు పెట్టారంటే మాఫియా బరితెగింపు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే, గతంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికార పార్టీ నాయకులను అడ్డుకున్న ఇద్దరు వీఆర్వోలకు స్థానచలనం కలిగింది. ఎమ్మెల్యే కొడాలి నాని ఆదేశాల మేరకు రెవెన్యూ ఉన్నతాధికారి ఒకరు చక్రంతిప్పి రాత్రికి రాత్రి ఇద్దరు వీఆర్వోలను వేరే నియోజకవర్గాలకు బదిలీ చేయించారు.



బైపాస్ రోడ్డులోని ఓ స్థలంలో మట్టి

మళ్లీ మొదలు

పది రోజులుగా తిరిగి అధికార పార్టీకి చెందిన సురేష్ అక్రమ మట్టి తోలకాలకు తెరలేపాడు. గత అనుభవాల దృష్ట్యా రెవెన్యూ వర్గాలు అటువైపు చూడాలంటేనే భయపడుతున్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని అండదండలు మెండుగా ఉండటంతో ఈ తవ్వకాలను నిరోధించడంలో రెవెన్యూ వర్గాలు విఫలమయ్యాయి. అడ్డుకుంటే ఏం జరుగుతుందోననే భయంతో చర్యలకు వెనుకడుగు వేస్తున్నారు. ఈ నెల 4వ తేదీన గుడివాడలో జరిగిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మోటూరులో అక్రమ మైనింగ్ జరుగుతుందని, అధికారుల్లో చలనం లేదని మండిపడ్డారు. అయినా అధికారుల్లో కనీస చలనం లేదు.



ఆర్వో కార్యాలయ ఆవరణలో దర్జాగా కూర్చున్న వైసీపీ పోలింగ్ ఏజెంట్

గుడివాడ ఆర్వో కార్యాలయంలో

డబ్బు పంపిణీ

అధికారుల ముందే అధికార పార్టీ అరాచకం

కుర్చీ వేసుకుని తిష్ట.. కారు డ్రైవర్లకు నగదు

“ గుడివాడ రిటర్నింగ్ అధికారి (ఆర్డీవో) పి.పద్మావతి మరోసారి అధికార పార్టీకి దాసోహమయ్యారు. పోలింగ్ ఏజెంట్ ముసుగులో వైసీపీ నాయకుడు గురువారం ఉదయం నుంచి ఆర్వో కార్యాలయంలో ఉండి, దర్జాగా నగదు పంపిణీ చేస్తున్నా కనీసం పట్టించుకోలేదు. విషయం తెలిసి మీడియా ప్రతినిధులు కార్యాలయం వద్దకు చేరుకున్నా పోలీసులను పెట్టి అడ్డుకున్నారు. కానీ, సదరు ఏజెంట్లపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది.

- వైసీపీ ఏజెంట్ కృష్ణ హడావిడి
- ఆర్వో.. కార్యాలయంలోనే ఉన్నా చర్యలు శూన్యం
- ప్రశ్నించిన మీడియాను అడ్డుకున్న వైనం

గుడివాడ : స్థానిక ఆర్డీవో (ఆర్వో) కార్యాలయంలో గురువారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల కార్ల డ్రైవర్లు ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లలోపు ఎటువంటి పార్టీ కార్యకలాపాలు నిర్వహించకూడదు. కానీ, గుడివాడలోని అధికార పార్టీ పోలింగ్ ఏజెంట్ కృష్ణ గురువారం ఉదయం నుంచి ఆర్వో కార్యాలయం ఆవరణలో దర్జాగా కూర్చున్నాడు. ఉన్నతాధికారులు వస్తున్నా పట్టించుకోకుండా తన పని తాను చేసుకున్నాడు. తొలుత ఆర్వో కార్యాలయ రిసెప్షన్ కౌంటర్ పక్కన ఉన్న బల్లపై కూర్చుని, డ్రైవర్ల కాగితాలను పూర్తిచేసి, నగదును బహిరంగంగా పంపిణీ చేశాడు. అక్కడే ఉన్న ఆర్డీవో కార్యాలయ సిబ్బంది చూస్తూ కూడా ఎలాంటి ఆక్షేపణ తెలపలేదు. ఆ తరువాత కార్యాలయం ఎదురుగా చెట్టు కింద కుర్చీ వేసుకుని మరీ దర్జాగా నగదు పంపిణీ చేశాడు. ఈ తతంగమంతా పోలింగ్ బూత్‌కు 100 మీటర్లలోపు జరుగుతున్నా పోలీసులు గానీ, ఎన్నికల అధికారులు గానీ పట్టించుకోలేదు.

మీడియా రాకతో హడావిడి

వైసీపీకి చెందిన వ్యక్తి బహిరంగంగా నగదు పంపిణీ చేస్తున్నట్టు మీడియా దృష్టికి వచ్చింది. అప్పుడు అధికారుల్లో చలనం కలిగింది. మీడియా రాకను ఆర్వో పి.పద్మావతి గమనించారు. వారందరినీ వెంటనే బయటకు పంపాలని వన్‌టౌన్ సీఐ కె.ఇంద్ర శ్రీనివాసరావుకు ఫోన్‌లో ఆదేశాలిచ్చారు. సీఐ అక్కడికి చేరుకుని మీడియా వారంతా బయటకు వెళ్లాలని కోరారు. పోలింగ్ ఏజెంట్‌ను మాత్రం బయటకు పంపలేదు. రిలీవింగ్ ఏజెంట్ కార్యాలయ ఆవరణలో ఉన్నా పోలీసులకు, ఆర్వోకు కనిపించలేదు. రెండు గంటలుగా ప్రచార అనుమతుల పేరుతో ఇద్దరు వైసీపీ నాయకులు కూడా అక్కడే ఉన్నారు. వీరందరూ కార్యాలయంలో ఉన్నా చూసిచూడనట్టు వ్యవహరించిన ఆర్వో మీడియాపై మాత్రం ఆంక్షలు విధించారు. వైసీపీ నేతలు ఎందుకు ఉన్నారని మీడియా ప్రశ్నించడంతో అప్పుడు పోలింగ్, రిలీవింగ్ ఏజెంట్లను బయటకు పంపారు.



పెద ఓగిరాలలో నేలవాలిన అరటి పంట

జిల్లాను తడిపిన వాన

మచిలీపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం ఒక మోస్తరు వర్షం నమోదైంది. ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై కనిపించింది. మచిలీపట్నంతో పాటు గుడివాడ తదితర ప్రాంతాల్లో పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. అవనిగడ్డ చుట్టుపక్కల ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. కాగా, ఈ నెల 13 వరకు కోస్తాతీరం వెంబడి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, పెద ఓగిరాలలో అరటి చెట్లు నేల వాలడంతో రైతులు నష్టపోయారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **KOLLU RAVINDRA,** S/o Subbarao (Late)
H.No: 28/334, Circlepet, Machilipatnam-521 001
Name of political party : **Telugu Desam Party**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **General Elections-2024**
Name of Constituency : **75-Machilipatnam**

I KOLLU RAVINDRA a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S. No	Name of Court	Case No and Dated	Status of Case	Section(s) of Acts concerned and description of offence(s)
1.		FIR No.18/2023, 28.10.2023, AP CID Police, Tadepalli, Guntur. District.	Investigation Pending	166,167,409,120 B R/W, 34 IPC and Section 13 (1) (D) R/W 13 (2) of PC ACT 1988. Alleged that misappropriate the funds of the Government
2.	10th Additional District and Sessions Court cum Special Court for trying offences against SC and ST POA Act, Machilipatnam	FIR No. 246/2023, Veeravalli Police Station 24.08.2023	Charge Sheet filed awaiting sessions case number	323,506 R/W 34 IPC Section 3(1) (6)(S)3(2)(5) SC,ST POA Act, Alleged that abused with caste name
3.		FIR No. 32/2023, Chilakalapudi Police Station, 06.02.2023	Investigation Pending	188,341 R/W 149 IPC, Alleged that disobey the section 30 of police Act.
4.		FIR No. 33/2023, Chilakalapudi Police Station, 06.02.2023	Investigation Pending	188,341,283,353 R/W 34 IPC, Alleged the abstructed the public servant while discharging the duties
5.		FIR No. 134/2023, Inaguduru Police Station, 16.09.23	Investigation Pending	188,109,341,143 R/W 149 IPC and Section 32 Police act, Alleged that without permission they have taken procession
6.		FIR No. 155/2023, Inaguduru Police Station, Machilipatnam	As per police report action dropped	151 Crpc, Preventive arrest
7.		FIR No. 29/2022, Gudivada One Town Police Station, Gudivada	As per police report action dropped	151 Crpc, Preventive arrest
8.		FIR No. 182/2022, Pamarru Police Station, Pamarru	As per police report action dropped	151 Crpc, Preventive arrest
9.		FIR No. 222/2022, Bandar Taluka Police Station, Machilipatnam, 08.05.22	Investigation pending	447, 434, 427, 506, 143 R/W 149 IPC, Alleged that destroyed the survey stones
10.		FIR No. 177/2022, Robertsonpet Police Station, Machilipatnam 18.10.2022	Investigation pending	188, 186, 341, 353, 290 R/W 149 IPC and 32 police Act, Alleged the obstructed the public servant while discharging the duties
11	Special Judicial Second Class Magistrate , Machilipatnam	STC No. 526/2021, Inaguduru Police Station, 1.3.21	Trial Pending	188,171 H, IPC Alleged that without permission vehicle used for campaign in Municipal Elections
12	Second Additional Judicial First Class Magistrate, Machilipatnam	CC No:- 593/2021, Inaguduru Police Station, 10.3.21	Examination	188,353,506 IPC, Alleged the obstructed the public servant while discharging the duties
13		FIR No. 117/2021, Bandar Taluka Police Station, Machilipatnam. 08.02.2021	Investigation Pending	448,506,188,171 F R/W 34 IPC, Alleged that threaten with direconsequences
14		FIR No.924/2021, Tadepalli Police Station, Guntur District.	Investigation Pending	143,341,188,269,270 R/W 149 IPC, Alleged that unlawful Assembly
15		FIR No.216/2021, Inaguduru Police Station, Machilipatnam	As per police report action dropped	151 Cr.pc, Preventive arrest
16		FIR No. 121/2021, Patamata Police Station, Vijayawada, NTR District.	As per police report action dropped	151 Crpc, Preventive arrest
17.		FIR No:- 15/2020, Robertsonpet Police Station, Machilipatnam	As per police report action dropped	151 Crpc, Preventive arrest
18.		FIR No:- 21/2020, Robertsonpet Police Station, Machilipatnam	As per police report action dropped	151 Crpc, Preventive arrest
19	Special Mobile Judicial First Class Magistrate, Machilipatnam	CC No:- 1304/2020, Pedana Police Station, 31.5.2024.	For Summons	188 IPC and section 3 ED Act, 1897, Alleged that disobey the covid guidelines
20	Second Additional Judicial First Class Magistrate, Machilipatnam	PRC No:- 21/2023, Robertsonpet Police Station, Machilipatnam. 20.5.2024	For Furnishing Copies	120 B, 302, 109 R/W 34 and 37 IPC, Alleged that Criminal Conspiracy for committing murder
21	Second Additional Judicial First Class Magistrate, Machilipatnam	CC No:-1152/2020, Robertsonpet Police Station, Machilipatnam, 20.05.24	For Summons	188, 341 R/W 34 IPC, Alleged that disobey the proclamation of public servant
22	Second Additional Judicial First Class Magistrate, Machilipatnam	CC No:- 828/2020, Inaguduru Police Station, Machilipatnam, 17.5.2024	For Appearance	188 IPC and section 3 ED Act , 1897, Alleged that disobey the covid guidelines
23		FIR No. 9/2020, Krishnalanka Police Station, Vijayawada	As per police report action dropped	151 Crpc, Preventive arrest
24		FIR No:-169/2019, Robertsonpet Police Station, Machilipatnam	As per police report action dropped	151 Crpc, Preventive arrest
25		FIR No:-223/2019, Robertsonpet Police Station, Machilipatnam	As per police report action dropped	151 Crpc, Preventive arrest

(B) Details about cases of conviction for criminal offences :- NIL

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.


పీవోలు, సెక్టార్ అధికారుల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక పోలీస్ పరిశీలకుడు దీపక్ మిశ్రా

పోలింగ్ సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలి

● కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాల కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జెడ్పీ కన్వెన్షన్‌హాలులో పీవోలు, సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో గురువారం కలెక్టర్ మాట్లాడారు. ఈవీఎంలు మొరాయించాయనే మాటరాకుండా చూడాలన్నారు. వేసవికాలం కావడంతో పోలింగ్ రోజు ఉదయం 10గంటలలోపు, సాయంత్రం 4గంటల తరువాత ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వస్తారని, త్వరితగతిన ఓట్లు వేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తగినంత వెలుతురు, విద్యుత్ సౌకర్యం ఉండేలా ముందుగానే తనిఖీ చేసి ఏర్పాట్లు చేయాలన్నారు. డీఆర్వో చంద్రశేఖర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ ఎంత ముఖ్యమో, రిపోర్టింగ్ కూడా అంతేముఖ్యమన్నారు. శిక్షణ విభాగం నోడల్ అధికారి మురళీ కిషోర్, జెడ్పీ సీఈవో ఆనందకుమార్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి : మిశ్రా

మచిలీపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ఓటర్లు నిర్భయంగా పోలింగ్‌బూత్‌లకు వచ్చి ఓటుహక్కును వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో కలెక్టర్, ఎస్పీ, నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నగదు, మద్యం, వస్తువుల పంపి ణీ తదితర అంశాలపై నిఘా ఉంచాలన్నారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ జిల్లాలో ఎన్నికల సజావుగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను వివరించారు. మచిలీపట్నం పార్లమెంటు, మచిలీపట్నం, అవనిగడ్డ, పెడన అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకుడు జాన్‌కింగ్స్‌లే, గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల పరిశీలకుడు నరహరిసింగ్ బంగర్, ఎన్నికల వ్యయపరిశీలకుడు చవాన్ ప్రవీణ్ మోహన్‌దాస్, వికాస్ చంద్ర కరోల్, ఆర్వోలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ సమస్య పరిష్కారం

కృత్తివెన్ను : నిడమర్రు దళితవాడలో పోలింగ్ బూత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. పోలింగ్ బూత్‌ను తమకు తెలియకుండా గౌడపాలెం గ్రామానికి మార్చటంపై గత కొన్ని రోజులుగా గ్రామస్థులు నిరసన తెలుపుతున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలజీ, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి గ్రామానికి వచ్చి గ్రామస్థులు, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల నాటికి సమస్యను పరిష్కరిస్తామని, ఈ సారికి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి సౌకర్యాలు, భద్రత కల్పిస్తామని హామి ఇచ్చారు. గ్రామస్థులు అధికారులతో ఏకీభవించటంతో అధికారులు ఊపిరి పీల్చుకొని కృతజ్ఞతలు తెలిపారు.

బందరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

మచిలీపట్నం టౌన్, మే 9 : కూటమి అధికారంలోకి వస్తే మచిలీపట్నాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. సువర్ణ కల్యాణ మండపంలో కొల్లు పునీత్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు ఆధ్వర్యంలో యువతతో జరిగిన చర్చా గోష్ఠిలో కొల్లు రవీంద్ర మాట్లాడారు. కూటమి అధికారంలోకి రాగానే బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పరిశ్రమలు తీసుకుని వస్తామన్నారు. మచిలీపట్నంలో స్టేడియం నిర్మిస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి శిక్షణతరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమంగా తనను హత్య కేసులో ఇరికించి 53 రోజులు రాజమండ్రి జైలులో ఉంచారన్నారు. జైలు నుంచి విడుదలయిన తరువాత మచిలీపట్నం ప్రజలు తనను ఆదరించారని, ప్రజలిచ్చిన ధైర్యంతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. తనపై అక్రమంగా 24 కేసులు బనాయించారన్నారు. క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు మాట్లాడుతూ, పవన్‌కల్యాణ్, చంద్రబాబు ఆశయాలకు స్పందించి క్రికెట్‌ను వదిలిపెట్టి ప్రజాసేవలోకి వచ్చానన్నారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరిని గెలిపించాలన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ, యువతలో రాజకీయ చైతన్యం పెరిగిందన్నారు. పవన్‌కల్యాణ్ అభిమానులు ఈ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేస్తున్నారన్నారు. సినీనటుడు అంబటి శ్రీనివాస్, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు సలీం పాల్గొన్నారు.



చర్చా వేదికలో క్రికెటర్ అంబటి, టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన నేత రామకృష్ణ


పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి మాట్లాడుతున్న జేసీ గీతాంజలి శర్మ

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : జేసీ

మచిలీపట్నం టౌన్, మే 9 : ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్‌లో గీతాంజలి శర్మ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ ఆఫీసరుగా ఉంటూ పని ఒత్తిడిలో ఉండి కూడా జాయింట్ కలెక్టర్ తన ఓటు వేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ 13వ తేదీన ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

ప్రశాంత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఆర్డీవో



మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని బందరు ఆర్డీవో, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి వాణి పేర్కొన్నారు. ఆర్డీవో మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు పూర్తయిన తరువాత ఈవీఎంలను రూట్ ఆఫీసర్లు కృష్ణా విశ్వవిద్యాలయానికి తీసుకుని వెళతారన్నారు. 205 పోలింగ్ కేంద్రాలకు వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లను నియమించామన్నారు.

జీవన ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు

ఘంటసాల : భూమి సారవంతంగా ఉండటం కోసం జీవన ఎరువులను వినియోగించాలని, తద్వారా అధిక దిగుబడులు వస్తాయని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు తెలిపారు. ఘంటసాలోని బండి వారి రామాలయం వద్ద రైతులకు జీవన ఎరువుల వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు.నత్రజని, భాస్వరం, పొటాష్ స్థిరీకరణ గురించి వివరించారు. బాపట్ల కళాశాల విద్యార్థి కె.షైని, ఏ.సుదర్శిని, కె.ప్రిస్కిల్లా, ఆర్.శ్రావణి, కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	153, 162, 173
చికెన్ విత్ స్కిన్	294
చికెన్ స్కిన్‌లెస్	304

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ.5.25


వెనిగండ్ల ప్రచారంలో పాల్గొన్న కుమారి ఆంటీ


కపిలేశ్వరపురంలో తాతినేని రమేశ్ ప్రచారం

రాక్షస పాలనకు ఓటుతో అంతం పలకాలి

గుడివాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడను అభివృద్ధిపథంలో తీసుకువెళ్తామని జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, గుడివాడ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి ఎన్.నర్సిరెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ పట్టణంలో వారు రోడ్‌షో నిర్వహించారు. గుడివాడలో 20 ఏళ్లుగా సాగుతున్న రాక్షస పాలనకు ప్రజలు ఓటుతో అంతం పలకాలని పిలుపునిచ్చారు. గడ్డం గ్యాంగ్ సాగించిన భూకబ్జాలపై పూర్తిస్థాయి విచారణ చేయించి బాధితులకు న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ప్రజల ఆస్తులకు అండగా నిలవాల్సిన ప్రభు త్వం, వ్యవస్థలు, చట్టాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రజల భూములను కొట్టేయాలని చూస్తోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూ రగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాలశౌరి, కుమార్‌రాజా భారీ రోడ్‌షో

తోట్లవల్లూరు : యాకమూరు నుంచి ఐలూరు వరకు 14 కిలో మీటర్ల పొడవున మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా భారీ రోడ్‌షో నిర్వహించారు. యాకమూరు, కుమ్మమూరు, గరికపర్రు, కనకవల్లి, పెనమకూరు, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు గ్రామాలకు చెందిన వందలాది టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు బైక్‌లపై ఉత్సాహంగా రోడ్‌షోలో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు లుక్కా రేణుకారావు, వీరంకి పరశురామ్, చొప్పవరపు సుబ్రహ్మణ్యం, పలు గ్రామాల టీడీపీ నాయకులు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్ కృష్ణసుమన్ తదితరులు పాల్గొన్నారు. **కూచిపూడి :** కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నేతలు గురువారం సాయంత్రం కూచిపూడిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కుమార్ రాజా, ఎంపీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని కోరారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, పార్టీ నేతలు గొట్టిపాటి సాయి, వేంపటి గోపాలకృష్ణ, వీరంకి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

కుమారి ఆంటీ ప్రచారం

గుడివాడ : గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రామును అఖండ మెజార్టీతో గెలిపించాలని దాసరి కుమారి ఆంటీ(హైదరాబాద్) కోరారు. గుడివాడ పట్టణంలో వెనిగండ్ల రాము విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఆమె ప్రచారం చేశారు. హైదరాబాద్‌లో స్ట్రీట్ ఫుడ్ ద్వారా ప్రజాదరణ పొంది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లి సామాజిక మాధ్యమాల్లో కుమారి ఆంటీ పాపులర్ అయిన విషయం విదితమే.

కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

పమిడిముక్కల : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు అన్నారు. కూటమి పామర్రు అసెంబ్లీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి మద్ధతుగా టీడీపీ నాయకుడు తాతినేని రమేశ్, ఎన్నారైలు విజయ్‌బాబు, వాసు, యుగంధర్, టీడీపీ సీనియర్ నాయకులు పెదబాబు, వెంకట్రామయ్య ఆధ్వర్యంలో గురువారం కపిలేశ్వరపురం బీసీ, ఎస్సీ కాలనీలో ఇంటింట ప్రచారంచేశారు. ప్రభాకరరావు, కృష్ణమోహన్, గంగాధర్ పాల్గొన్నారు.



మహిళా సాధికారతకు కూటమి ప్రాధాన్యం



ఉంగుటూరు, మే 9 : మహిళా సాధికారత, అభ్యున్నతికి టీడీపీ కూటమి ప్రాధాన్యం ఇస్తుందని యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి అన్నారు. ఉంగుటూరులో గురువారం టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటూరి వరప్రసాద్, పార్టీ నాయకులు ఈడ్పుగంటి కృష్ణమూర్తి, గరిమెళ్ల అనూష, జి.శంకరావు, ఎం.పాపారావు, ఈడ్పుగంటి అనంతలక్ష్మి, డి.ఆదినారాయణ, డి.పాపారావు, టి.నాయుడు, ఎస్.చందు, డి.నాగరాజు, ఎస్.చంద్రిక, సీత, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

40 పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

గన్నవరం, మే 9 : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో గురువారం 40 పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలి శర్మ తెలిపారు. ఐదు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు గురువారం వినియోగించుకున్నారని తెలిపారు. ఇప్పటి వరకూ 1580 మంది పోస్టల్ బ్యాలెట్లు వేసినట్లు తెలిపారు.

టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



తెంపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

గన్నవరం, మే 9 : టీడీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తెంపల్లి, బల్లిపర్రు గ్రామాల్లో గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై యార్లగడ్డ వెంకట్రావుకు, గాజుగ్లాసు గుర్తుపై వల్లభనేని బాలశౌరిలకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు జొన్నలగడ్డ రంగమ్మ, టీడీపీ నాయకులు జొన్నలగడ్డ సుధాకర్, నిమ్మకూరి మధు, చిట్టూరి చిన్ని, వీర్ల రాంబాబు, నిమ్మకూరి లెనిన్, మందపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం అభివృద్ధి చెందాలంటే యార్లగడ్డ వెంకట్రావుని అసెంబ్లీకి పంపించాలని టీడీపీ సీనియర్ నాయకుడు పీవీఎస్‌ఆర్ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 128వ బూత్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు లాలాప్రసాద్, వెంకటేశ్వరరావు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బాపులపాడు ఎంజీ నగర్‌లో ప్రచారం

హనుమాన్ జంక్షన్ : ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం బాపులపాడులోని ఎంజీనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, కడవకొల్లు నాగరాజు, బోను ఉదయ్, రామచంద్రరావు తదితర బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్‌రూరల్ :** పేదలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు యువతకు బంగారు భవిష్యత్తును నిర్మించడం టీడీపీ కూటమి తోనే సాధ్యమని టీడీపీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్ అన్నారు. ఆరుగొలనులో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా డమ్మీ ఈవీఎంలతో టీడీపీ కూటమికి ఓటు వేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లబ్బా శంకరరావు, మద్దాల వెంకటేశ్వరరావు, మూల్పూరి శివశంకర్, అన్నే అనిల్‌కుమార్, రావులపాటి భానుకుమార్, రావులపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఆరుగొలనులో డమ్మీ ఈవీఎంలతో ప్రచారం

జోగిని చిత్తుగా ఓడించాలి

టీడీపీ పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థి బోడె ప్రసాద్



తాడిగడపలో బోడె ప్రసాద్‌తో సాగి కృష్ణంరాజు

ఉయ్యూరు, మే 9 : అవినీతికి పాల్పడి సంపాదించిన సొమ్ముతో అడ్డగోలుగా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్న జోగి రమేశ్‌ను చిత్తుగా ఓడించి మైలవరం సాగనంపాలని టీడీపీ పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. పెద ఓగిరాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు పోతిరెడ్డి, ప్రసాదరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దండమూడి చౌదరి, జలీల్, జనసేన నాయకులు పాల్గొన్నారు. బోడె ప్రసాద్‌కు పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.

కూటమికి అత్యధిక మెజారిటీ ..

పెనమలూరు : తాడిగడప మునిసిపాలిటీ నాలుగు క్లస్టర్లు తాడిగడప, యనమలకుదురు, కానూరు, పోరంకిలలో టీడీపీ కూటమికి అత్యధిక మెజారిటీ వస్తుందని కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. గురువారం తాడిగడపలో వైసీపీ నాయకులు సాగికృష్ణంరాజు ఆధ్వర్యంలో రెండువందల మంది కార్యకర్తలు టీడీపీలో చేరే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగి కృష్ణంరాజు మాట్లాడుతూ, వైసీపీ నాయకత్వం పట్ల ప్రజల్లో పూర్తిగా నమ్మకం పోయిందని, తాడిగడపలో టీడీపీ కూటమికి భారీ మెజారిటీ సాధింస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మల రాంకుమార్, నర్రా చంటి, మోత్రపు విశ్వనాథ్, మన్నె రాజబాబు, మొక్కపాటి శేఖర్, పీతా గోపీచంద్, ఆలూరి విఠల్, వడుగు సాంబశివరావు, సరిహద్దు కోటేశ్వరరావు, నాగుల్‌మీరా, తాతినేని రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. ● తాడిగడప యనమలకుదురు డొంకరోడ్డు లిమ్రా కాలనీలో జరిగిన పాదయాత్రలో కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతనేని ఆజాద్, ముప్పవరపు నారాయణ, ధనేకుల భార్గవ్, పాదాల ప్రభాకర్, తమ్ము అశోక్, కమ్మిలి నాగేశ్వరరావు, బెజవాడ వెంకటేష్, పొట్లూరి కిరణ్, వడ్డి జీవా తదితరులు ఉన్నారు.

సైకో జగన్‌ను సాగనంపాలి: బోడె హేమ





కానూరు పాదయాత్రలో బోడె హేమ, యార్లగడ్డ సుచిత్ర.. పెదపులిపాకలో..

పెనమలూరు, మే 9 : సైకో జగన్‌ను సాగనంపాలని బోడె ప్రసాద్ సతీమణి హేమ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర అన్నారు. గురువారం కానూరు డాల్ఫిన్ ఎస్టేట్స్‌లో జరిగిన ప్రచార పాదయాత్రలో వారు పాల్గొని ప్రజలతో మాట్లాడారు. కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్న అంశాలన్నీ మహిళల అభ్యున్నతికి తోడ్పడేవని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ తాడేపల్లి ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ● పెదపులిపాకలో టీడీపీ మహిళా నేతలు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి టీడీపీ కూటమికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్సు పేరుతో గద్దెనెక్కిన సైకో జగన్‌రెడ్డి అందరి నెత్తిన శఠగోపం పెట్టాడని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడానికి టీడీపీకి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్యక్షుడు ముసునూరు శ్రీనివాసరావు, రవి, గుంటూరు విశ్వేశ్వరరావు, ముసునూరు శ్రీధర్, పోలవరపు రాణి, అట్లూరి లక్ష్మి, అన్నే లక్ష్మి, కలపాల రాజి, వడ్డాది ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** సార్వత్రిక ఎన్నికల్లో బోడెకు విపరీతంగా ఆదరణ పెరుగుతుందని బోడె ప్రసాద్ సతీమణి బోడె హేమ అన్నారు. ఈడుపుగల్లు కాలువకట్టలపై గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ షకార్, షేక్ సిద్దయ్య, పందిపాటి ఇందిర, యార్లగడ్డ సుచిత్ర, బొప్పన నీరజ, షేక్ ముసలయ్య, సుంకర శ్రీదేవి, శ్రీను, షేక్ సలీం, పర్వతనేని రవి, షేక్ బాషు, పి.వెంకటేశ్వరరావుపాల్గొన్నారు. కోలవెన్నులో నిర్వహిం చిన ఎన్నికల ప్రచారంలో తుమ్మల జగదీష్, మహిళా నాయకురాలు కళ్యాణి, రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కంకిపాడు, మే 9 : మండలంలోని పునాదిపాడులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు. కంకిపాడు పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పునాదిపాడుకు చెందిన పిట్టా నారాయణ రావు మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నారాయణరావు నుంచి 9 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

శ్రీనివాసరావు మృతి టీడీపీకి తీరనిలోటు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 9 : టీడీపీకి నిస్వార్థంతో సేవలందిస్తూ అండగా నిలబడిన వెనిగళ్ల శ్రీనివాసరావు అకాల మరణం తీరనిలోటని గన్నవరం కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రంగన్నగూడెంకు చెందిన వెనిగళ్ల శ్రీనివాసరావు (56) పవన్ కళ్యాణ్ సభకు హాజరయ్యే క్రమంలో హనుమాన్‌జంక్షన్‌లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య, కుమారుడిని యార్లగడ్డ పరామర్శించి సానుభూతిని తెలియజేసి కుటుంబానికి టీడీపీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.

ఘనంగా బోడె వెంకట్రామ్ జన్మదినం



వెంకట్రామ్ జన్మదిన వేడుకల్లో అభిమానులు

పెనమలూరు, మే 9 : టీడీపీ యువనేత, కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ తనయుడు బోడె వెంకట్రామ్ జన్మదిన వేడుకలు గురువారం పెనమలూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పెనమలూరు, కానూరు సనత్‌నగర్, యనమలకుదురు, తాడిగడపల్లో బోడె వెంకట్రామ్ జన్మదిన కేకులను కోసి అభిమానులు యువనేతకు శుభాకాంక్షలు తెలిపారు. కానూరు సనత్‌నగర్‌లో టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, యువనేత టీడీపీ రెహమాన్‌లు అభిమానుల మధ్య కేకును కోసి వెంకట్రామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వంద మంది టీడీపీలో చేరిక

కానూరు సిద్దిక్‌నగర్‌లో గురువారం టీడీపీలోకి వందకు పైగా వైసీపీ కార్యకర్తలు చేరారు. వైసీపీ అధినాయకత్వం, స్థానిక వైసీపీ నాయకులు చేష్టలతో విసిగి పార్టీ మారుతున్నట్లు వారు తెలిపారు. టీడీపీలో చేరిన వారికి వెంకట్రామ్, షేక్ బుజ్జి, టీడీపీ రెహమాన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

మచిలీపట్నం టౌన్, మే 9 : పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు కృషి చేస్తామని మచిలీపట్నం పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. రైతుబజారు వద్ద గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. రైతులకు టీ ఇచ్చారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాలకు పొలాలు ముంపునకు గురై కొన్ని ప్రాంతాల్లో నష్టపరిహారం చెల్లించలేదని రైతులు వాపోయారు. మేజర్, మైనర్ డ్రెయిన్ల పూడిక తీయకపోవడం వల్ల చేలు మునిగిపోతున్నాయని రైతులు తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, నాయకులు గడ్డం రాజు, మాదివాడ రాము పాల్గొన్నారు.



కోనలో ఖాళీ బిందెలను చూపుతున్న రవీంద్ర, అంబటి



మోపిదేవిలో బుద్ధప్రసాద్‌కు గజమాలతో స్వాగతం

కోనలో ఖాళీ బిందెలతో ప్రదర్శన

మచిలీపట్నం టౌన్ : జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణతో కలిసి కోన, పోలాటితిప్ప గ్రామాల్లో కొల్లు రవీంద్ర విస్తృతంగా పర్యటించారు. కోనలో తాగునీటి కొరత ఉందని గ్రామ ప్రజలు చెప్పడంతో కొల్లు రవీంద్ర, క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు తదితరులు ఖాళీ బిందెలు పట్టుకుని నీటి సమస్యను ఎత్తి చూపారు. . **పెడన :** పెడన నియోజకవర్గ టీడీపీ అభ్యర్థికాగిత కృష్ణప్రసాద్ మచిలీపట్నం పార్లమెంటు జనసేన అభ్యర్థి బాలశౌరి కుమారుడు అనుదీప్‌తో కలసి గూడూరు మండలం గూడూరు, చిట్టిగూడూరు, తుమ్మలపాలెం, కోకనారాయణపాలెం తదితర గ్రామాలలోరోడ్‌షో నిర్వహించారు. **నాగాయలంక :** కృష్ణాపురం, ఏసుపురం గ్రామాల్లో మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్, కోడలు సాయి సుప్రియ ప్రచారాన్ని నిర్వహించారు. నాగాయలంకలో ఆర్యవైశ్య నాయకులు చిట్టా వీర అన్నపూర్ణయ్య, శ్రీనివాసరావు, చన్నగిరి లతామోహన్, చిట్టా శివ నాగ మల్లేశ్వరరావు, చిట్టా శేఖర్, మురళీ, భృగుమళ్ల కుమార్, చిట్టా రమణ తదితరులు కూడా ప్రచారం నిర్వహించారు. మండలి బుద్ధప్రసాద్ అల్లుడు ఎన్‌ఆర్‌ఐ కనపర్తి వనీంద్ర గొల్లమందలో ప్రచారం నిర్వహించారు.

బుద్ధప్రసాద్ రోడ్‌షో

మోపిదేవి : ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మోపిదేవిలో గురువారం భారీ రోడ్డు షో నిర్వహించారు. నడకుదుటి జనార్దనరావు, పూషడపు రత్నగోపాల్, రావి దుర్గావాణి, మెడబలిమి మల్లిఖార్జునరావు, అరజా సంధ్యారాణి, దిడ్ల రాణి, మద్దాల శ్రావణి, దొప్పలపూడి గంగాభవాని, రావి నాగేశ్వరరావు, దిడ్ల జానకి రాంబాబు, అరజా కిరణ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాల నేతృత్వంలో కార్యకర్తలు వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు.

మోపిదేవి : బుద్ధప్రసాద్ మనుమరాలు అక్షర బండికోళ్లలంకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామసర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దిడ్ల రాణి, మద్దాల శ్రావణి, దొప్పలపూడి గంగాభవాని, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావు, కేతరాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోడూరు : పోటుమీద, మందపాకల గ్రామాల్లో మండలి బుద్ధప్రసాద్ వదిన మండలి భాగ్యలక్ష్మి, తోడల్లుడు యలవర్తి రామకృష్ణ ప్రచారం నిర్వహించారు. బండే శ్రీనివాసరావు, వడుగు నాగబాబు, కొండవీటి సునీత, మేకా చిన్నవీరబాబు, బావిశెట్టి వెంకట కోటేశ్వరరావు, జరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనలో చేరికలు



పెడన రూరల్ : నేలకొండపల్లిలో ఊచా మారుతి ఆధ్వర్యంలో 70 మంది వైసీపీ కార్యకర్తలు, పుల్లపాడులో 20 మంది వైసీపీ కార్యకర్తలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈదుమూడి, లంకలకలవగుంట, కాకర్లమూడి, నందమూరు, నడుపూరు, కొంగంచర్ల గ్రామాల్లో శలపాటి ప్రపాద్, అర్జా నగేష్, శీరం ప్రసాద్, సమ్మెట కొండ, మట్టా లక్ష్మయ్య తదితరులు ప్రచారం నిర్వహించారు. **నాగాయలంక :** పేర్లవానిలంకలో వైసీపీ నాయకుడు పేర్ల శ్రీహరి, రేమాలవారిపాలెం వైసీపీ ఉపసర్పంచ్ పేర్ల భీమేశ్వరరావు, ఒకటో వార్డు మెంబర్ ఏలూరు సుబ్బారావు గురవారం జనసేన పార్టీలో చేరారు. మండలి వెంకట్రామ్, మండలి రాజేష్, మత్తి రాజా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.



పాత ఎడ్లంకలో ప్రచారం చేస్తున్న బొబ్బా గోవర్ధన్

పాత ఎడ్లంకలో ఎన్నారై బొబ్బా ప్రచారం

అవనిగడ్డ రూరల్ : పాతఎడ్లంక గ్రామంలో ఎన్‌ఆర్‌ఐ బొబ్బా గోవర్ధన్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్, కొల్లూరి వాసు, రవి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎడ్లంక గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం వక్కలగడ్డలో రోడ్ షో చేశారు. వక్కలగడ్డ ప్రధాన సెంటర్‌లో మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. **ఘంటసాల :** మండలి బుద్ధప్రసాద్ నిర్వహించిన రోడ్ షోకు ప్రజలు గురువారం సాయంత్రం బ్రహ్మరథం పట్టారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో రోడ్ షో ముగించుకుని ఘంటసాల మండలంలో అడుగుపెట్టిన మండలికి చిట్టూర్పు వద్ద టీడీపీ, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కూటమి నేతలు తుమ్మల చౌదరి బాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, కోన రాజశేఖర్, గుత్తికొండ వరప్రసాద్, బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, వేమూరి సాయి వెంకట రమణ, గుత్తికొండ కళ్యాణ్, పరిశె చలపతి, గాజుల శ్రీనివాసరావు, ముప్పనేని రవిప్రసాద్, తాడికొండ వెంకటేశ్వరరావు, కుంపటి సుబ్బారావు, కుంపటి చిట్టిబాబు, అంబటి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ అమలేశ్వరరావు, వెనిగళ్ల రామకృష్ణ, దిరిశం బాలకోటయ్య, మిక్కిలినేని మధు, వేమూరి వెంకయ్య, సూరపనేని శివరామప్రసాద్, సూర్యదేవర రామకృష్ణ, వల్లభనేని బాలకోటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.